క్లుప్తంగా

బీచ్‌లో సందర్శకుల సందడి



కేపీ పాలెం బీచ్‌లో సేదతీరుతున్న సందర్శకులు

మొగల్తూరు: మండలంలోని కేపీ పాలెం బీచ్‌కు ఆదివారం పర్యాటకులు తరలివచ్చారు. ఉదయం నుంచి వేసవిని తలపించేలా ఎండలు కాయడంతో పర్యాటకులు సముద్ర స్నానం చేస్తూ సేదతీరారు. ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న అలల మధ్య సముద్ర స్నానం చేస్తూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం పర్యాటకులు తీరంలోని వేంకటేశ్వరస్వామి, వేళాంకణీ మాత, పాండురంగ స్వామి, 54 అడుగుల అభయాంజనేయ స్వామి, షిర్డీ సాయిబాబా, అష్టలక్ష్మి ఆలయాలను దర్శించుకున్నారు.

కుళాయిల ద్వారా మురుగునీరు

నరసాపురం: పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కుళాయిల నుంచి మురుగు నీరు వస్తోంది. 30,31 వార్డులు చినమామిడిపల్లి, స్టేషన్‌పేట ప్రాంతాల్లో క్లోరినేషన్ సవ్యంగా చేయకుండా మంచినీటిని కుళాయిలనుంచి వదులుతున్నారు. దీంతో ఆయాప్రాంతాలవారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

అపూర్వ కలయిక



మొగల్తూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

మొగల్తూరు: స్థానిక పెన్మెత్స రంగరాజు ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. సుమా రు 20 సంవత్సరాల అనంతరం కలుసుకోవడంతో ఆనాటి సంఘటనలు జ్ఞప్తికి చేసుకుంటూ ఒకరి విష యాలు ఒకరు తెలుసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఆనాడు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా ఇదేరోజున కలుసుకోవాలని, తాము విద్యనేర్చుకున్న పాఠశాలకుకూడా తమవంతు సహా యం చేయాలని స్నేహితులంతా తీర్మానించుకున్నారు.

చినమల్లంలో శాంతి ర్యాలీ



శ్యాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

పెనుగొండ: చినమల్లం పరిశుద్ధ క్రీస్తు లూథరన్ దేవాలయం ఆధ్వర్యంలో మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శ్యాంతి ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ప్రార్థనల అనంతరం చినమల్లం నుంచి సిద్ధాంతం జాతీయ రహదారి వరకూ ర్యాలీని నిర్వహించారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతిని చేకూర్చలని ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలు నక్కా జస్వంత్‌లాల్ సూర్యారావు, సత్యానంద్ నాక్క జక్రయ్య పాల్గొన్నారు.

వైభవంగా సూర్య హోమం



సూర్యహోమం నిర్వహిస్తున్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక కోడిగట్టు సరస్వతి శిశుమందిర్ నందు గత మూడేళ్ల క్రితం కోవిడ్ మహమ్మారి నిర్మూలన కోసం లోక కల్యాణార్థం ప్రారంభించిన సూర్య హోమం ఆదివారం 168వ సారి నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులు కేవీఎల్ నరసింహరాజు మాట్లాడుతూ ప్రతీ ఆది వారం ఈ హోమం నిర్వహిస్తున్నామన్నారు. లోక కల్యాణార్థం తలపెట్టిన ఈ హోమంలో పాల్గొనడానికి వస్తున్న భక్తుల సంఖ్య ప్రతి వారం పెరుగుతుందన్నారు. పురోహితులు రవీంద్ర బ్రహ్మత్వంలో ఈ హోమం ప్రతీ ఆది వారం నిర్వహిస్తున్నామన్నారు.

ఏకాంబరేశ్వరునికి అన్నాభిషేకం

పెనుగొండ: పెనుగొండ కామాక్షీ ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదివారం ఏకాంబరేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏకాంబరేశ్వర స్వామికి ఆలయ అర్చకుడు పి.కిషోర్ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

పేకాడుతున్న ఇద్దరి అరెస్ట్

పాలకొల్లు అర్బన్: మండలంలోని కాపవరంలో ఆదివారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై ఎస్ శ్రీనివాస్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.1050 నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

కాటన్ పార్కులో నిర్మాణ పనుల పరిశీలన



కాటన్ పార్కును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాటన్ పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పార్కును, అక్కడ జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పార్కులో కనీస వసతులు, అభివృద్ధి లేక వెలవెల బోవడంతో ఇప్పటికే పార్కులో పిల్లకు, పెద్దలకు అవసరాలకు అనుగుణంగా ఆట సామగ్రి, వ్యాయామ సామాగ్రినికూడా అమర్చి ఇప్పటికే కొంతమేర పార్కును అభివృద్ధి చేశామన్నారు. మరింత మెరుగ్గా తీర్చిదిద్దడంలో భాగంగా పార్కును, బస్టాండ్‌ను అనుసంధానం చేస్తూ ఫుట్ పాత్ బ్రిడ్జిని నిర్మించి పార్కులో ఇంకా అభివృద్ధి చేయాల్సి ఖాళీగా ఉన్న స్థలంలోకూడా మొక్కలు పెంచి సందర్శకులను ఆహ్లాద పరచేలా పార్కును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.34 లక్షల నిధులు కేటాయించామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు ఆయన పార్కు అభివృద్ధి, ఆకర్షణీయమైన విద్యుదీకరణ ఏర్పాట్లతో పాటు నూతనంగా నిర్మించిన ఫుట్‌పాత్ బ్రిడ్జిని మరింత ఆకర్షణీయంగా తయారు చేయాలని సూచించారు. పార్కుకు వచ్చే సందర్శకులు పెరుగుతున్నందున వారికి ఆహ్లాదకరంగా అనువైన వాతావరణం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో బర్రి శంకర్, భూసారపు జయప్రకాష్, చినిమిల్లి చంద్రశేఖర్, సయ్యపరాజు వర్మ, బుడితి సుమన్, బర్రి జయరాజు, తిరుమాని రామకృష్ణంరాజు, మైలాబత్తుల శ్రీను, కేసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో వైఎస్సార్ సీపీని గెలిపించాలి



పాలకొల్లు ఏఎంసీ అతిథి గృహంలో గుడాల గోపిని అభినందిస్తునన నాయకులు, కార్యకర్తలు, అధికారులు

పాలకొల్లు అర్బన్: నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పాలకొల్లులో వైఎస్సార్ సీపీని గెలిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు ఏఎంసీ అతిథి గృహంలో పలువురు అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఆయన ముచ్చటించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 2024లో కచ్చితంగా వైఎస్సార్ సీపీ విజయం సాధించాలన్నారు. ఆ దిశగా తనకు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. వైఎస్సార్ సీపీకి నాయకులు, కార్యకర్తలే బలమన్నారు. వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటానన్నారు. ఏ సమయంలో ఫోన్ చేసినా బదులిస్తానన్నారు. పాలకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రాంబాబు, పట్టణ ఎస్సైలు ఎస్ఎస్ ముత్యాలరావు, బాదం శ్రీనివాసరావు, ఏఎస్సై కృష్ణమూర్తి, ఎక్సైజ్ సీఐ చిరంజీవి, ఎస్సై ఖాసిం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అప్పారావు తదితరులు గోపికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అలాగే పట్టణంలోని ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు గోపిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్సి వెంకటరత్నం, ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, మద్దా చంద్రకళ, కొ్రగింజల శ్రీనివాసరావు, కొ్రగింజల హనుమంతరావు, గంటా నరేష్, కవురు గాంధీ, దేవ రాజేష్, పెచ్చెట్టి కృష్ణాజీ, పాలపర్తి కృపనాథ్, పిల్లా అప్పాజీ, పిల్లా శ్రీను, రేలంగి శ్రీను, కాపిశెట్టి శ్రీను, దిద్దే చిట్టిబాబు తదితరులు గోపిని పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్



గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతిగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో అధికశాతం పథకాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇచ్చి అమలు చేస్తున్నారని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలనే కాకుండా నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను హామీ ఇవ్వకుండానే అమలు చేస్తున్నారని ఈపథకాలలో అధిక శాతం మహిళలకే కేటాయించారని మహిళలంతా జగన్ ప్రభుత్వానికే అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం ద్వారా మండలంలో 1315 గ్రూపులకు గాను రూ. 1.77 కోట్లు విడుదలైందని ఈ పథకాలను వినియోగించుకోవడం ద్వారా డ్వాక్రా మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా తమ కుటుంబాలలో ఆర్థిక పరిపుష్టిని పెంపొందించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన పూ ర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని రాబోవు కాలంలో మహిళలంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉండి అభివృద్ధి సంక్షేమ పథకాలు మరిన్ని అమలు జరిపేవిధంగా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: పేద, మద్యతరగతి విద్యార్థులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు పలు సేవా సంస్థల సభ్యులు సహకారం మరువలేనిదని యాదవ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు కోంద్రు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం స్థానిక సరస్వతి శిశు మందిర్‌లో యాదవ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం, సేవా సంస్థలతో పాటు తమ యాదవ సంఘ విద్యార్థుల కోసం 17 ఏళ్ల క్రితం ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటుచేసి ప్రతీ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తీర్ణత సాధించిన 40 మంది విద్యార్థులకు రూ.1000 చొప్పున స్కాలర్‌షిప్‌లు, దుస్తులు, నోట్‌బుక్స్‌తో పాటు ప్రశంసాపత్రాలను అందించామన్నారు. యాదవ సంఘ పెద్దలు కందుల పురుషోత్తంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు గుడ్ల లక్ష్మీ నారాయణ, పి.పెద్దిరాజు, లోకా సత్యనారాయణ, ఎం.శివకుమార్, కర్రి శ్రీనివాస్, చీరా నాగసత్య నారాయణ, డి.సత్యనారాయణ పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ



ఆంజనేయస్వామి ఆలయంలో జాతీయ జెండాలతో అర్చకులు, భక్తులు

పాలకొల్లు సెంట్రల్: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు ప్రతీ భారతీయ పౌరుడు తమ ఇంటి ముందు జాతీయ జెండాను ఎగురవేయాలను శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రధానార్చకులు రమణ గురుస్వామి తెలిపారు. ఆదివారం భక్తులకు ఆయన జాతీయ జెండాలను పంపిణీ చేశారు. రమణ గురుస్వామి మాట్లాడుతూ ప్రతీ ఇంటా జాతీయ జెండాను ఎగురవేయడం భారత దేశ పౌరుడి ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు వలివేటి చింరజీవిశర్మ, రఘు స్వామి, గోటేటి రామస్వామి, ఆలయ అన్నధాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవీభాగవతంపై ప్రవచనం



ప్రవచనాలు చెబుతున్న బాల బ్రహ్మానంద స్వామిజీ

మొగల్తూరు: అమ్మవారిని నమ్ముకున్న వారికి కష్టాలు దరిచేరవని విశాఖపట్నంకు చెందిన బ్రహ్మశ్రీ బాల బ్రహ్మానంద స్వామిజీ తెలిపారు. ఆదివారం బండి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో దేవి భాగవతంపై భక్తులకు ప్రవచనం చేశారు. అమ్మవారిని నమ్ముకుంటే సర్వ పాపాలు నశిస్తాయన్నారు. అమ్మవారి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన స్వామిజీకి ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, సర్పంచ్ కొపనాతి పల్లయ్య, మాజీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఆయన వెంట సమరసతా సేవా ఫౌండేషన్ మండల కమిటీ సభ్యులు కటికల బాలాజి,నేదునూరి శ్రీనివాస్, ఆముదాలపల్లి రాంబాబు, బొక్కా శ్రీనివాస్,గణేష్, తిరుమాని పరమేశ్వరరావు తదితరులున్నారు.

ఆలయంలో భక్తుల రద్దీ

ముత్యాలపల్లిలో ఉన్న శ్రీబండి ముత్యాలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో క్యూలైన్లు పూర్తిగా నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎంఎస్ఎంఈ డిప్యూటీ వైస్ చైర్మన్‌గా వరప్రసాద్



వరప్రసాద్‌ను అభినందిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: రాష్ట్ర సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఎంఎస్ఎంఈ) డిప్యూటీ వైస్ చైర్మన్‌గా నరసాపురానికి చెందిన వర్ధనపు పురుషోత్తమ వరప్రసాద్ నియమితులైనట్లు, ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఆదివారం నరసాపురం చేరుకున్న వరప్రసాద్‌ను పలువురు పురప్రముఖులు అభినందించారు. వరప్రసాద్ మిత్రులు కొండవీటి నాగబాబు, వీరాబత్తుల దానయ్య, ఆరాధ్యుల దుర్గా ప్రసాద్, తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. సామాజిక సేవా విభాగం నుంచి వరప్రసాద్‌ను నియమించినట్లు తెలిపారు.

మహిళలకు కుట్టు మెషీన్ల అందజేత



కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

నరసాపురం రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ నరసాపురం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో కోట్ల రామ్‌కుమార్ గారి ఐస్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో 52 మంది మహిళలకు కుట్టు మెషీన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి మాట్లాడుతూ మహిళల జీవనోపాధికోసం కుట్టు మెషీన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. రోటరీ క్లబ్ ద్వారా చేపట్టిన కుట్టు మెషీన్ల పంపిణీపై లబ్ధిదారులు క్లబ్ సేవలను అభినందించారు. అసిస్టెంట్ గవర్నర్ తోట శ్రీనివాసబాబు మాట్లాడుతూ క్లబ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కుట్టు మెషీన్లను పొందిన మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ ఫౌండేషన్ చైర్ కోట్ల రామ్‌కుమార్, కోట్ల రామకృష్ణారావు, బొమ్మిడి సూర్యకుమారి, తోట శ్రీధర్, అందే వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు భోజన వితరణ

పాలకొల్లు అర్బన్: గల్ఫ్ గృహ కార్మికుల హెల్పింగ్ హేండ్స్ (ఎన్ఆర్ఐ ఫౌండేషన్) ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బెత్లహంపేటలోని శాస్త్రి చిల్డ్రన్ హోమ్‌లో ఉంటున్న చిన్నారులకు భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఖండవల్లి వాసు మాట్లాడుతూ ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లి అక్కడ కార్మికులుగా పనిచేస్తూ వారు సంపాదించే కొద్ది మొత్తంలో విరాళాలు అందజేస్తూ జన్మభూమిపై మమకారంతో సేవా కార్యక్రమాలకు వితరణ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు తెన్నేటి ఫిలిప్ మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు చేసిన రెండేళ్ల కాలంలో ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.15 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా పెద్దలు లింగంపల్లి సీమోను, బాలం శివకృష్ణ, సబ్బె సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని లంకలకోడేరు 33/11కేవీలో లంకలకోడేరు ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పూర్ణ చంద్రశేఖరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. లంకలకోడేరులో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

కాళ్ల: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దీనిలో భాగంగా పూర్వ విద్యార్థి, ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ వీఎస్ రాజు ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన సుమారు 1000 మొక్కలను పాఠశాల ఆవరణలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు నాటారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచే సిన ప్రత్యేక సమావేశంలో డీఈఓ వెంకటరమణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులంతా ఒక కమిటీగా ఏర్పడి సుమారు రెండు కోట్ల నిధిని సేకరించి పనులు చేపట్టటం శుభపరిణామమన్నారు. తొలుత పాఠశాల ఆవరణ అంతా పచ్చదనంతో సుందరీకరణ చేయటానికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని సైతం పునర్నిర్మాణం కోసం అవసరమైతే నిధులు అందిస్తామని చెప్పటం అభినందనీయమన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన పాఠశాలల్లో కూడా వాటి అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా సహకరిస్తామన్నారు. ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ వీఎస్ రాజు మాట్లాడుతూ చదువుకు మించిన జ్ఞానం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ బూడి వెంకటపరాజు, ఎంఈఓ కనకరాజు, మంతెన రామకుమార్ రాజు, డాక్టర్ రామకృష్ణంరాజు, డాక్టర్ గోపాలరాజు, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాజు, పూర్వ విద్యార్థులు కొత్తపల్లి బంగార్రాజు, అభిరుచి కాశీ, పుల్లంరాజు, సిహెచ్ వెంకట్రావు, మురళీకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్ పోటీల్లో ప్రతిభ

పెనుగొండ: విజయవాడ అన్న భాగ్యవతి(బాచి) స్మారక కార్టూన్ పోటీల్లో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నట్లు పెనుగొండకు చెందిన కార్టూనిస్ట్ వేంద్ర గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ మంగళవారం విజయవాడలో బలోత్సవ భవనంలో నిర్వహించే సభలో అవార్డును అందిస్తారని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం

భీమవరం (ప్రకాశంచౌక్): ఆర్ఆర్ అండ్ - ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఆనంద బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 15 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను మాట్లాడుతూ తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులను అభినందించారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు ఆనంద రఘువర్మ రక్తదనం చేసినవారికి ప్రశంసాపత్రాలు అందించారు.

మార్ఫింగ్ ఫొటోలతో దుష్ప్రచారం



విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: సీఎం జగన్ అమలాపురం పర్యటనలో మంత్రి విశ్వరూప్‌ని అవమానించారంటూ పచ్చ మీడియా దుష్ప్రచారం చేస్తోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ వెల్లడించారు. దళితులను అమానించే గుణం సీఎం జగన్ రక్తంలో లేదని ఆయన అన్నారు. పాలకొల్లు ఏఎంసీ అతిథి గృహంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి విశ్వరూప్ ఫొటోను మార్ఫింగ్ చేసి పచ్చ మీడియాలో ప్రచురించారన్నారు. మంత్రి విశ్వరూప్‌కి అమలాపురం పర్యటనలో గౌరవం ఇవ్వలేదని ప్రచారాన్ని తాను పూర్తిగా ఖండిస్తున్నాన్నారు. సీఎం జగన్ పాలనలో దళితులంతా క్షేమంగా, సంతోషంగా ఉన్నారన్నారు. దళితులను అవమానించే తత్వం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌దేనన్నారు. ప్రతి ఒక్కరినీ అన్నా సంబోధించే గుణం సీఎం జగన్‌దని వివరించారు. తనను సైతం ఎంతో మర్యాదగా పిలుస్తారని చెప్పారు. సీఎం జగన్ పాలనలో గత నాలుగేళ్లలో దళితుల సంక్షేమానికి రూ.60 వేల కోట్లు ఖర్చుచేశారని వివరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆనంద ప్రకాష్ గుర్తు చేశారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా? అని మాజీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించి ఘోరంగా అవమానించిన సంఘటన దళితులెవరూ మరచిపోరని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్సి వెంకటరత్నం, పార్టీ నాయకులు దేవ రాజేష్‌కుమార్, మరపట్ల ప్రవీణ్, నేతల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.